# మండలంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పర్యటన

**విశాలాంధ్ర-జికె వీధి:** మండలంలో ప్రజావేదిక భాగంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి టిడిపి అల్లూరి జిల్లా ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సోమవారం ఉదయం సంకాడ గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటున్నారని మండల ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. సంకాడ పంచాయతీలో జరిగే ఇది మంచి ప్రభుత్వం, అనే కార్యక్రమానికి మండలంలో అన్ని శాఖల మండల అధికారులు, పాల్గొనవలసిందిగా ఆమె సూచించారని ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా టిడిపి మండల అధ్యక్షుడు మొక్కల రమేష్ కోరారు. మండలంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆర్భాటం ఏనుగంత... చేసింది చీమంత

**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**
**గిరిజనులకు ఏ మేలు చేశారని ప్రభుత్వం వేడుకలంటూ ప్రశ్న**

**విశాలాంధ్ర-పాడేరు :** కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తిచేసుకోని ప్రజలకు ఎటువంటి అభివృద్ధి సంక్షేమం చేశారని ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షురాలు కొట్ట గుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం ఆమె క్యాంప్ కార్యాలయం ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజుల్లోనే పూర్తిగా విఫలమైందని,కూటమి ప్రభుత్వ పాలనపై రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆమె విమర్శించారు. మేనిఫెస్టో ఇచ్చిన హామీల అమల్లో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు.కేవలంరాజకీయ దురుద్దేశంతో వైసిపి ప్రభుత్వం పై బుర్దజల్లే కార్యక్రమమే పెట్టుకున్నారని, కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పుపుచ్చేందుకొని ప్రజల దృష్టి మళ్లించడం కోసమే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు వ్యవహారంలో వైసీపీ పై బురద జల్లుతున్నారన్నారు. అంతేకాకుండా మన్యం ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో50 సీట్లను కేటాయించినప్పటికీ వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేకతతో దాన్ని నిలుపుదల చేస్తారని

విమర్శలు గుప్పించారు. జగన్మోహన్ రెడ్డికి మంచి పేరురాకూడదనే దురుద్దేశంతో వైద్య విద్యార్థినీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆమె అన్నారు. అమరావతిలో ఆనుకొని ఉన్న గ్రామాలు ముంపుకు గురవుతే దాన్ని మాత్రమే వారి ప్రచార అర్భటానికి వినియోగించుకున్నారు తప్ప అదే సమయంలో తుపాను వల్ల గిరిజన ప్రాంతం అతలకూతులమై జీకే వీధి మండలం చట్రాపల్లి గ్రామంలో కొండచరియాలు విరిగి పూర్తిగా ఆరు గృహాలు ధ్వంసమై ఒకరు మృతి చెంది మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయి ఊరి మొత్తం 37 కుటుంబాలు నిర్వాసితులు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సరైన సహకారం అందించలేదని ఆమె విమర్శలు గుప్పించారు. ఫార్మా కంపెనీలో బాధ్యత రాహిత్యం వలన ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు ప్రభుత్వం ద్వారా కోటి రూపాయలు ప్రకటించారని,పకృతి విపత్తు వలన ఒక గిరిజనుడు చనిపోతే మాత్రం కేవలం 5 లక్షల రూపాయలు ప్రకటించడంలో గిరిజనులపై కూటమి ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనుల పక్షపాతి అని చెప్పుకోవడం తప్ప ఎటువంటి మేలు చేయలేదని ఆమె అన్నారు. ఈ విషయంపైస్థానికకూటమి నాయకులు, నియోజకవర్గ ఇంచార్జి కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు.వారి పదవుల కోసంగిరిజనుల హక్కులను తాకట్టు పెట్టడం క్షమించరాని నేరమన్నారు. విపత్తు వలన నష్టపోయిన వారికి వారికి మైదాన ప్రాంతంలో ఒక న్యాయం గిరిజన ప్రాంతంలో మరణించిన వారికి మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఇటువంటి అన్యాయాలు ప్రజలకు చేసినందుకా 100 రోజుల సంబరాలు చేసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు.ఇప్పటికైనా గిరిజన ప్రాంత కూటమి నాయకులు గిరిజన ప్రాంత అభివృద్ధికై, ప్రజల సంక్షేమ అభివృద్ధికై ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న గృహాలకు పదివేల రూపాయలు : కలెక్టర్ దినేష్‌కుమార్

**విశాలాంధ్ర బ్యూరో-పాడేరు :** ఇటీవల జిల్లాలో సంభవించిన వరదలు, వర్షాలకు దెబ్బతిన్న గృహాలకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందజేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన నష్టపరిహారం వివరాలు, మూడు ఐటీడీఏల పరిధిలో గల అన్ని సచివాలయాలలో ఆదివారం ప్రకటించడం జరిగిందని లబ్ధిదారులు గమనించి వాటిపై అభ్యంతరాలను, క్లైములను ఆయా మండల తాసిల్దార్ లేదా ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు.

**నీట మునిగిన గ్రామాల ప్రజలకు జీవనభృతి :** అదేవిధంగా చింతూరు ఐటీడీఏ పరిధిలో గల ముంపు మండలాలలో ఇటీవల సంభవించిన వరదలు, వర్షాలకు నీట మునిగిన గ్రామాల ప్రజలు జీవనోపాధి కోల్పోయినందున ఆయా కుటుంబాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవన భృతి చెల్లించడానికి ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు. అయితే ఈ ముంపు గ్రామాలు చింతూరు ఐటీడీఏ పరిధిలో మాత్రమే ఉన్నందున ఆయా ముంపు గ్రామాలకు మాత్రమే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జీవనోపాధి కోల్పోయినందున జీవన భృతికి సంబంధించిన వివరాలు చింతూరు ఐటీడీఏ పరిధిలోగల అన్ని సచివాలయాలలో ఆదివారం ప్రకటించడం జరుగిందని లబ్ధిదారులు గమనించి వాటిపై అభ్యంతరాలను, క్లెయిములను ఆయా మండల తాసిల్దార్ లేదా ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు.

## నిరాశ్రయులైన కుటుంబాలకు ఉద్యోగుల చేయూత

**విశాలాంధ్ర-హుకుంపేట :** జీకే వీధి మండలం చట్రాపల్లి, మాదిమలు, నిమ్మచెట్టు గ్రామాల్లో కొండచరియలు విరిగిపడి నిరాశ్రయులైన కుటుంబాలకు హుకుంపేట మండలానికి చెందిన అన్ని శాఖల ఉద్యోగులు విరాళాలు వేసుకుని భారీగా సహాయం అందించారు. ఈ గ్రామాల్లో తిరుగుతు ప్రతి ఇంటికి వెళ్లి ఆస్తి నష్టం కలిగిన కుటుంబా లు నిత్యసవర సరుకులు, బట్టలు, వంట సామాగ్రి, దుప్పట్లు, చాపలు పంపిణీ చేపట్టారు. తుపాను మూ లంగా కలిగిన వరదకు నష్టపో యిన 43 కుటుంబాలు రూ.60వేల తో సరుకులు కొనుగోలు చేసి పంపి ణీ చేపట్టామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు కంఠం నాయుడు,మత్స్యరాజు, రత్నకు మారి,శాంతికుమారి, రమ్యప్రియ, పార్వతి, రాజేశ్వరి వీఆర్వో సంధ్య మహిళపోలీసులు సత్యవతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## హైవేకి అనుకొని ఉన్న గ్రామాలు పారిశుద్ధ్యంగా ఉండేలా కృషి

**ఎస్ఆర్కే-టీఎస్ఆర్ ప్రాజెక్టు మేనేజర్ ఆలీకాన్**

**విశాలాంధ్ర-హుకుంపేట :** జాతీయ హైవే నిర్మాణంలోనే కాదు హైవే రహదారికి అనుకొని ఉన్న గ్రామాలు పారిశుద్ధ్యంగా ఉండేల కృషి చేస్తామని ఎస్ఆర్కే-టీఎస్ఆర్ ప్రాజెక్టు మేనేజర్ ఆలీకాన్ పేర్కొన్నారు. మండలంలో అరకు పాడేరు ప్రధాన హైవే మార్గంలో పెదగరువు బాలికల ఆశ్రమ పాఠ శాలలో హైవే నిర్మాణ సిబ్బంది ఆదివారం స్వచ్ఛత హీ సేవ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నూతనం గా నిర్మించే హైవేకు అనుకొని ఉన్న గ్రామాల్లో పారిశుద్ధ్యంగా ఉండాలని తెలిపారు. దాని కోసం తమ సిబ్బం దితో ముందుగా గ్రామాల్లో పాఠశాల లు, ప్రభుత్వం భవనాల వద్ద, అంగ న్వాడీ కేంద్రాల వద్ద శుభ్రం చేస్తున్నా మని తెలిపారు. ఈకార్యక్రమంలో పరిశుభ్రంపై గ్రామస్థులకు అవగాహ న కల్పిస్తున్నామని కొందరు గ్రామ స్థులు విద్యార్థులు తమతో కలసి శుభ్రం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ నిర్మాణ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించిన గిరిజనులు

**విశాలాంధ్ర-చింతూరు :** చింతూరులో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివారం గిరిజనులు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టుల వారోత్సవాల పేరుతో ప్రతినెల వారం రోజులకుపైగా బంద్‌లు నిర్వహిస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారని గిరిజన హంతకులు మావోయిస్టులనీ గిరిజన ద్రోహులను కఠినంగా శిక్షించాలని అభివృద్ధికి మావోయిస్టుల అడ్డంకులుగా మారుతున్నారని నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ గిరిజనులను బెదిరించి మావోయిస్టులు వారి పనులకు వాడుకుంటూ గిరిజనలమైన మమ్మల్ని చంపడం అపరా అని గిరిజనుల ప్రాణాలు మీకు లెక్కలేదా అని మీకు దాహంగా ఉంటే నీళ్లు తాగండి కానీ మా అడవి బిడ్డల నెత్తురు కాదని గిరిజనుల అభివృద్ధి కోసమే మా పోరాటం అని మేము ప్రయాణించే బస్సులను తగల బెడుతున్నారు మేము నడిచేందుకు రోడ్లు వేస్తున్న యంత్రాలను కాల్చేస్తున్నారు అని అన్నారు. అమాయక గిరిజనులపై మావోయిస్టుల దురాగతం ఇకనైనా ఆపండి అంటూ మా మధ్యే అంటూ మా మెతుకులే తింటూ మమ్మల్నే చంపటమా మీ

ఉద్యమం ముఖ్య ఉద్దేశం మాకొద్దు మీ వారోత్సవాలంటూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసీలు. మన్యం అభివృద్ధి కావాలంటే పోలీసు అవుట్ పోస్టులు ఇంకా రావాలని గిరిజనలమైనా మా బతుకులలో వెలుగులు నిండాలని ర్యాలీ నిర్వహించారు.

## అనర్థానికి దారితీసే గంజాయి సాగు వద్దు : సిఐ హిమగిరి

**విశాలాంధ్ర-డుంబ్రిగూడ :** అనర్థానికి దారి చేసే గంజాయి సాగు మాని వ్యవసాయపరంగా ఆదయాన్నిచ్చే ఆర్థిక పంటలతో ఆర్థిక పురోగతి సాధించాలని అరకు సర్కిల్ సీఐ హిమగిరి అన్నారు. మండలంలోని సొవ్వా, గసభ పంచాయతీల పరిధిలోని దేముడువలస, సొవ్వా, కొత్రగొంది, సిమిలిగుడ గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు. ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాల్లోని సందర్శించిన ఆయన గిరిజను సమస్యలను అడిగి తెలుసకున్నారు. అనంతరం ఆయా గ్రామాల గిరిజనులతో గంజాయి సాగు, అక్రమ రవాణా, నాటుసారాతో కలిగే అనార్ధాలపై గిరిజనులకు అవగాహన పరిచారు. ప్రకృతికి, సహజ సిద్ధ అందాలకు నిలయంగా ఉన్న గిరిజన ప్రాంతంలో అమాయక గిరిజనులను ఆసరగా చేసుకుని ప్రైవేటు వ్యక్తులు గంజాయి సాగుకు ప్రోత్సహస్తున్నారని, అటువంటి వ్యక్తుల జోలికి వెళ్లవద్దన్నారు. గంజాయి సాగు, క్రయ విక్రయాలు జరిపితే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయంతో ఆదాయం పెంచుకోవాలన్నారు. గ్రామ సమస్యలుంటే నేరుగా ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. స్థానిక పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే సంతృప్తి : షేక్ ఉమర్(చిన్న)

**విశాలాంధ్ర-చింతపల్లి :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే సంతృప్తి ఉందని చింతపల్లికి చెందిన ముస్లిం యువకుడు షేక్ ఉమర్ (చిన్న) అన్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురిసిన ఎడతెరిపిలేని వర్షాల కారణంగా గడచిన 15 రోజుల క్రితం జీకే వీధి మండలం గూడెం, గాలికొండ పంచాయితీలలోని మూలగరువు, చట్రాయిపల్లి గ్రామాలలో చోటు చేసుకున్న వరద ముంపులో సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలిన గిరిజన కుటుంబాలకు తన స్థాయిలో సహాయం అందించాలనే సత్సంకల్పంతో బాధితులకు రగ్గులు దుస్తులు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులంతా సమానం అనే దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ఆపద ఎవరికి వచ్చినా ఆదుకునే మనస్తత్వం ప్రతి వ్యక్తికి ఉండాలన్నారు. ప్రకృతి ప్రకోపం వలన కలిగిన ప్రాణ నష్టాన్ని ఎవరు తీర్చలేమన్నారు. ఆస్తి నష్టాన్ని కూడా పూర్తిగా భర్తీ చేయలేనప్పటికీ, నలుగురం నాలుగు విధాలుగా సహాయం చేస్తే బాధితులకు ఊరట లభిస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మూలగరువు, చట్రాయిపల్లి బాధితులు, అధిక సంఖ్యలో ఆ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## 24న పార్వతీపురంలో జాబ్ మేలా : కలెక్టర్

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** జాబ్ మేలా కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ జాబ్ మేళాను ఉదయం 9.30 గంటల నుండి పార్వతిపురం ఐటిడిఏ గిరిమిత్ర సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాకు అవంతి ఫీడ్స్ , అరబిందో ఫార్మా, జిఎంఆర్ రక్షా సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థలు హాజరవుతుందని చెప్పారు. అవంతి ఫీడ్స్ లిమిటెడ్ వంద మంది ప్రాసెసింగ్ వర్కర్ లను నియమిస్తుందని చెప్పారు. ఇందుకు కనీస విద్యార్హత ఏమి లేదని, 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులన్నారు. ఎర్రవరంలో పనిచేయాల్సి ఉందని, వేతనం రూ.11,500 చెల్లిస్తారని ఆయన చెప్పారు.అరబిందో ఫార్మా, కంపెనీ ఆంధ్రా, తెలంగాణలలో పనిచేయుటకు 4 వందల అప్రెంటిస్ పోస్టులను భర్తీ చేస్తుందని, ఇందుకు 35 సంవత్సరాలలోపు వయస్సుగల పురుషులు అర్హులని తెలిపారు. మెకానికల్‌లో డిప్లొమా, బి.ఎస్సి (కెమిస్ట్రీలో) ఉత్తీర్ణ లేదా ఉత్తీర్ణులు కాని వారు కూడా అర్హులన్నారు. వేతనం రూ.13 వేలు నుండి రూ.16,500 వరకు ఉంటుందని ఆయన చెప్పారు. జిఎంఆర్ రక్షా సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ 40 మంది సెక్యూరిటీ గార్డులను ఆంధ్ర ప్రదేశ్ లో పనిచేయుటకు నియమిస్తుందని చెప్పారు.10వ తరగతి ఉత్తీర్ణులై 166 సెంటి మీటర్ల కనీస ఎత్తుగల, 19 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గల పురుషులు అర్హులని తెలిపారు. వేతనం రూ.14 వేలు చెల్లిస్తారనన్నారు. ఆసక్తి గల యువత మెగా జాబ్ మేలాలో పాల్గొనాలని ఆయన కోరారు.

## నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రులు ఖచ్చితంగా అమలు చేయాలి

**డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జగన్మోహనరావు స్పష్టం**

**విశాలాంధ్ర -బెలగాం:** వైద్యారోగ్యశాఖ నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రులు ఖచ్చితంగా అమలు చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన డిపిఎంఓ డా. రఘుకుమార్, వైద్య బృందంతో కలసి పట్టణంలో శుభం డయాబెటిక్ & స్పెషాలిటీ కేర్, శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ డెంటల్ కేర్ ఆసుపత్రులను తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్, రెన్యువల్ తేదీలు, అర్హత ధ్రువ పత్రాలు సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉండాల్సిన వైద్య పరికరాలు, పరీక్ష కిట్ల నాణ్యత, పనితీరును పరిశీలించారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉపయోగించిన సూదులు, సెలైన్, కాటన్, తదితర వ్యర్థాలను నిర్దేశించిన మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ఫైర్ సేఫ్టీ నిర్వహణ, రోగుల టాయిలెట్ల శు భ్రత నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. శుభం స్పెషాలిటీ కేర్‌లో వైద్య పరీక్షల ఫీజు వివరాల లిస్టును ప్రదర్శించక పోవడం, నిర్దేశించిన బోర్డు, ల్యాబ్‌కు సంబంధించిన కొన్ని ధృవపత్రాల వివరాలపై ఆరా తీసి నిర్ణీత గడువులో పునరుద్ధరించాలని ఆదేశించారు. రోగుల ఆరోగ్య తనిఖీల, వైద్య పరీక్షల వివరాలు రికార్డులో స్పష్టంగా ఉండాలన్నారు. ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియజేసే గోడ పత్రికలు ఉండాలన్నారు. వారి వెంట డెమో యోగేశ్వరరెడ్డి, ఈఓ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## పాలకొండ ఎమ్మెల్యేని కలసిన పట్టణ నాయకులు

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ను పట్టణానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.శాసనసభ్యులుగా గెలిచిన అనంతరం తొలిసారిగా కలవడం ఆనందంగా ఉందని అన్నారు ఎమ్మెల్యే ను కలసిన వారిలో టిడిపి నాయకులు మజ్జి.కృష్ణమోహన్,డాక్టర్ చీకటి.బదరీ నారాయణ,గొట్ట.శివకేశవ ఉన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

**విశాలాంధ్ర-పాచిపెంట :** మండలంలో గల కోటికి పెంట పంచాయతీ గోగాడాలస సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే చెందిన లారీ శనివారం సాయంత్రం వెనుక వైపు నుండి ఢీకొనడంతో గోగాడవలస గ్రామానికి చెందిన కోట పోలిరాజు37 మృతి చెందినట్లు పాచిపెంట ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మృతుడు పోలురాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. మృతుడు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. మృతి వార్త తెలియగానే గోగాడ వలస గ్రామంలో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఒరిస్సా మంత్రిని కలిసిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**విశాలాంధ్ర-సీతంపేట :** ఒరిస్సా రాష్ట్రం వాణిజ్య, రవాణా, ఉక్కు, గనులశాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనలి వారిని ఒరిస్సా రాష్ట్రం గోపాలాపూర్ నందు వారి క్యాంపు కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసిన పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మంత్రితో కాసేపు రాజకీయ విషయాలు చర్చించారని తెలిపారు.

## ఇల్లు నష్టపోయినవారు ఉంటే నమోదు చేయించుకోవాలి

**విశాలాంధ్ర-పార్వతీపురం :** జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు నష్టపోయిన వారు గ్రామ సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వర్షాలకు నష్టపోయిన ఇల్లు, ఇతర వివరాలను ఇప్పటికే సంబంధిత అధికారుల ద్వారా సేకరించి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, అయితే ఇంకా ఎవరి ఇల్లు అయినా కూలిపోవడం లేదా పాక్షికంగా దెబ్బ తినడం వంటి అంశాలు ఉంటే వెంటనే గ్రామ సచివాలయం వద్ద ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా సంఖ్యతో నమోదు చేసుకోవాలని అన్నారు. వాటిని పూర్తిగా విచారణ చేసిన అనంతరం నివేదికలు సమర్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

**విశాలాంధ్ర-సీతంపేట:** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని సీతంపేటలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వేడుకలు పర్యావరణ హితంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పర్యాటక, సాంస్కృతిక, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు ఉండాలని ఆయన చెప్పారు. సవర కళాకండాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని అందులో నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన అన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఆహార పదార్థాలను తయారు చేయాలనీ ఆయన చెప్పారు.ఆడలి వ్యూ పాయింట్‌కు వాహనాలు రాకపోకలు, వాటి పార్కింగ్ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితుల్లో మలుపుల వద్ద సూచిక బోర్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని, అడలి వ్యూ పాయింట్ పక్కాగా కనిపించాలని ఆయన సూచించారు. క్యూఆర్ కోడ్ ఒకటి తయారు చేయాలని తద్వారా అడవి వ్యూ పాయింట్ తెలియడంతో పాటు అచ్చట వసతులు కోసం పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అందులో థింసా నృత్యం ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆడాలి వ్యూ పాయింట్ ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం చేయడం జరుగు తుందని, మధ్యాహ్నం 3 గంటలకు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో ప్రపంచ పర్యాటక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సభతో పాటు వివిధ స్టాల్సును ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఇన్ ఛార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఏ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు అధికారి ఎస్. యశ్వంత్ కుమార్ రెడ్డి, పర్యాటక అధికారి నారాయణరావు, సీతంపేట ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు, గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి అన్నాదొర, కార్యనిర్వాహక ఇంజినీర్ సింహాచలం, జిల్లా విద్యా శాఖ అధికారి జి. పగడాలమ్మ, సమన్వయ అధికారి సతీష్, ఆదలి వ్యూ పాయింట్ ప్రతినిధి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నా కుమారుని మృతికి యాజమాన్యమే కారణం : మృతుని తల్లి జ్ఞానేశ్వరి

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** మా కుమారుడు జ్యోతి ప్రకాష్ మృతికి కళాశాల యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని విద్యార్థి తల్లి నిండుగుండ. జ్ఞానేశ్వరి అన్నారు. వివరాల్లోకి వెళ్తే మృతిని తల్లి అందించిన సమాచారం ప్రకారం మండలంలోని నర్సిపురం గ్రామానికి చెందిన నిండుగుండ. జ్ఞానేశ్వరి, శంకరరావుల పెద్ద కుమారుడు నిండుగుండ జ్యోతిప్రకాష్ (16) మధురవాడ మండలం కొమ్మది చైతన్య పాలిటెక్నికల్ & ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం (ఈఈఈ) పోలిటెక్నికల్ చదువుతున్నాడని ఈ క్రమంలో మా అబ్బాయి నాకు ఫోన్ చేసి నాకు కడుపునొప్పి కారణంగా క్లాస్ కి హాజరు కాలేను ఈ విషయాన్ని హాస్టల్ వార్డెన్ కి తెలియజేయాలని చెప్పగా నేను వెంటనే వార్డెన్ కు ఫోను చేసి మా అబ్బాయి దగ్గరికి వెళ్ళి చూడమని చెప్పాను. తరువాత నేను పలుమార్లు నా కుమారుడు తో ఫోన్ చేసి మాట్లాడాననీ 08.21 నిమిషాల వరకు పలుమార్లు మాట్లాడి నప్పటికీ వార్డెన్ మా అబ్బాయి దగ్గరికి రాలేదని, మధ్యాహ్నం 01.43 నిమిషాలకు మా అబ్బాయి స్నేహితుడు పవన్ మాట్లాడుతూ మీ అబ్బాయి ఉరిపోసుకుని చావుబతుకుల్లో ఉన్నాడని తెలపగా మేము ఆందోళనకి గురై దగ్గరలో ఉన్న మా చెల్లి భర్త కల్లూరి కృష్ణకి ఫోన్ చేసి వెంటనే వెళ్ళమని చెప్పగా ఆయన వెళ్ళేటప్పటికీ మా అబ్బాయిని గాయిత్రి హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళారని అప్పటికే వైద్యులు చెక్ చేసి అబ్బాయి చనిపోయి సుమారు రెండు గంటలు కావొస్తుందని ముందుగా తీసుకొని వస్తే బతికించే వాళ్ళమని చెప్పడం జరిగిందన్నారు. కనీసం కాలేజీ యజమాన్యం ఏ ఒక్కరు కూడా జరిగిన సంఘటన దగ్గరకు హాజరుకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాకొడుకు ఇలా చనిపోవడానికి కారణం కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యంతో పాటు వార్డెన్ అశ్రద్ధ కూడా కారణం అని ఆరోపించారు.నా కుమారుడు చేతి పైన గాయంతో ఉరి పోసుకుని చనిపోవడం వెనుక జరిగిన కారణాలపై దర్యాప్తు జరిపి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం జరిగేలా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## జిఓ 85 రద్దుతో పలు సమస్యలు పరిష్కరించాలని వైద్యులు నిరసనలు

**నేడు చలో విజయవాడకు పిలుపునిచ్చిన వైద్యులు**

**విశాలాంధ్ర-పార్వతీపురం :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం గతంలో ఉన్నత విద్యలో 30శాతం సీట్లు కేటాయించగా ఈప్రభుత్వంలో సగానికి తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను రద్దు చేయాలని, ట్రైబల్ ఏరియాలో పనిచేస్తున్న వైద్యులకు అలవెన్సులు ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ ఈనెల 15 నుండి నిరసన కార్యక్రమాలను వైద్యులు ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే ఒకసారి చలో విజయవాడ నిర్వహించడంతోపాటు జిల్లా కేంద్రంలో గత రెండురోజులుగా నిరసన కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. అకస్మాత్తుగా జీవోను మార్చడం అన్యాయమని, తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. గత రెండు నెలలుగా జీవో 85 రద్దు చేయమని ఎంతో పాదాయపడిన ఎవరు చొరవ చూపడం లేదని వారు తెలిపారు. కొవిడ్ -19 సమయంలో మా జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జిఓ 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని అన్నారు. ఇంతకాలం నిరసనలు, అర్జీలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించక పోవడంతో ఈనెల 15నుండి సమ్మెకు దిగవలసిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వైద్యులు తెలిపారు. పార్వతీ పురం మన్యం జిల్లా కేంద్రంలో వైద్యులు రోజుకొక తరహాలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిఓ 85ని రద్దు చేయాలని, వైద్యుల సమస్యలను పరిష్కరించ డానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులసంఘం పార్వతీపురం జిల్లా యూనియన్ వైద్యులు రఘు కుమార్, మంతిని వినోద్ కుమార్, నితీశా, రవీంద్ర, అరుణ్ కుమార్, ప్రజ్ఞ, శ్రీకాంత్, శంకర్, శ్రీధర్, రవి కిరణ్, వర్మ, అజయ్, ఉషారాణి, రాధాకాంత్, పావని తదితరులు తెలిపారు. నేడు చలో విజయవాడకు జిల్లా నుండి 40 మందికిపైగా వైద్యులు వెళుతున్నట్టు తెలిపారు. జిల్లా ఆసుపత్రులలో పనిచేసే వైద్యులకు ట్రైబల్ అలవెన్సులు ఇచ్చే ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లోనూ పనిచేసే వైద్యులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. న్యాయపరమైన డిమాండ్ల పరిష్కరించాలని వైద్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. డిమాండ్ల పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు.

## ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించండి : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**విశాలాంధ్ర-సీతంపేట :** మండలంలో కుమ్మరిగండి గ్రామపంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. కుమ్మరిగండి, తాలాడ, కోతాం, చాకలిగూడ నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ప్రజా వేదిక ద్వారా పరిష్కరించబడతాయని తెలియజేయడం జరిగింది. సంబంధిత అధికారులు అందరికీ ఈ సమస్యల పరిష్కారం పైన తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజా సంక్షేమం దిశగా జరుగుతున్న అభివృద్ధి పనుల్ని ఎమ్మెల్యే వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి టిడిపి మండల అధ్యక్షులు తోట ముఖలింగం, ఐటీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పవన్, తేజవతి, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రజా సంక్షేమ పాలనకు 100 రోజులు

**విశాలాంధ్ర-సాలూరు:** వంద రోజుల కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు టౌన్ 11వ వార్డ్‌లో ఇదిఇది మంచి ప్రభుత్వంలి కార్యక్రమంలో భాగంగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. మాట్లాడుతూ 100 రోజుల్లో సాలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇదిఇది ప్రజల ప్రభుత్వమనిలి ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని, ప్రతీ వార్డ్ ను అభివృద్ధి చేసుకునేందుకు వంద రోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయలను అందజేశామన్నారు. ఇది ఇమాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమనిలి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేశామని ఆమె చెప్పారు. ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా 1300 మంది యువత శిక్షణ తీసుకుంటున్నారని, వారికి మధ్యాహ్నం భోజనంతో పాటు, ఉచిత మెటీరియల్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలను నిర్వీర్యం చేయాగా, కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి వివరించారు. ఉద్యోగస్తులకు నెల మొదటి రోజునే జీతాలు అందుతున్నాయని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతీ ఇంటికీ ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు మహిళలకు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకుంటూ ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు పథకాన్ని దీపావళి నుండి ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్, పట్టణ తెదేపా అధ్యక్షుడు నిమ్మాది చిట్టి,తెదేపా సీనియర్ నాయకుల కేతిరెడ్డి చంద్ర,బిజెపి నాయకులు గొర్లి.భానోజీ,నియోజకవర్గం ప్రత్యేక అధికారి, జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి.ప్రసూన, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

**విశాలాంధ్ర-సీతానగరం :** ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధిసాధ్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. ఆదివారంనాడు మండలం లోని గెద్దలుప్పి గ్రామంలో జరిగిన మనమంచి ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దీనిలో భాగంగా ముందుగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడంతోపాటు కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం గతవంద రోజులుగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. గత మూడునెలలుగా ప్రభుత్వం పెద్దఎత్తున అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అక్టోబర్ 2 నుంచి పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎన్డీఏ ప్రభుత్వంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ జావేద్ , తహాశీల్దార్ రాములమ్మ, ఎంఈఓ సూరిదేముడు, ఏవో అవినాష్, పశువైద్యాధికారి రామారావు తదితరశాఖల అధికారులు , మండల టిడిపి అధ్యక్షులు పెంట సత్యం నాయుడు, కార్యదర్శి రౌతు వేణుగోపాల నాయుడు, సర్పంచ్ అల్లు తిరుపతి నాయుడు, నాయకులు కర్రి శంకరరావు, వాకాడ తిరుపతిరావు, సొంగల సింహాచలం, అప్పలనాయుడు,చొంగల సంజీవి, అల్లు రమేష్, చప్ప గణేష్, మర్రాపు తవిటి నాయుడు, శివున్నాయుడు, పెదపింకి రాము, చొంగల శంకరరావు, పంచాయతీ కార్యదర్శిలు మోహనరావు, గౌతమి టిడిపి నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బార్నాల సీతారాం, సాలహరి, దామినేని భానుప్రసాద్, అరవింద్, జొన్నాడతేరేజమ్మ గరికయ్య, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, ఇజ్జాడ రాంబాబు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డి భాస్కరరావు, రెడ్డి సింహాచలం నాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణ రావు, లబ్బ శ్రీనివాసరావు, ధనంజయ నాయుడు, వంజరాపుగుంప స్వామినాయుడు,, మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, బలగ శ్రీనివాసరావు, గాజాపు తాతబాబు, బర్ల వెంకటరమణ, గొట్టాపు మంగమ్మఅప్పారావు, తెంటు రామారావు, తేలుచంద్రశేఖర్, పెంట సురేష్, తేలుతిరుపతి, బొన్నాడ సత్యనారాయణ,సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, నీరస జ్యోతి, పూడి శ్రీరాములునాయుడు, పరిసినాయుడు,యాళ్ల రామినాయుడు, కండ్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు,, బొమ్మినాయిని లక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, చింతాడ సత్యనారాయణ,మీసాల వెంకటరమణ, సూరిబాబు, ఎన్ సతీష్,సాయి, జక్కుపకీరునాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్,మర్రాపు యోగేశ్వరరావు, తాన్న గుంపస్వామి, గుప్తాపట్నాయక్, కర్రి శంకర్రావు తదితరులతో పాటు సచివాలయ సిబ్బంది కృష్ణ ప్రసాద్, లోకేశ్వరి, శ్రీకాంత్, రాజు, శ్రీదేవి, రోజా, లావణ్య కుమార్, శ్రీరాములు, సుమ, గణేష్, బీజేపీ అధ్యక్షులు బాలూ యాదవ్, పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. అన్ని గ్రామపంచాయతీలో ఆదివారంనాడు మూడో రోజు ఇంటింటికి వెళ్లి మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించడంతో పాటు కార్యక్రమాలు గూర్చి నాయకులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది వివరించారు.

## విఫలమైన వందరోజుల పాలన

- ప్రజల దృష్టి మరల్చడానికే తెరపైకి తిరుపతి లడ్డూ
- చిత్తశుద్ధి ఉంటే సిబిఐ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపించాలి
- మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

**విశాలాంధ్ర-సాలూరు :** కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తిగా విఫలమైందని ఎన్నికల హామీలు అమలు జరపలేదని మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు.ఆదివారం తన నివాసంలో స్థానిక విలేఖరులతో మాట్లాడారు.పాలనలో విఫలమైన పాలక ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చడానికే తెరపైకి తిరుపతి లడ్డూ ని తీసుకువచ్చిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూకి వాడే నెయ్యి లో జంతువుల కొవ్వును వాడారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించడం దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అని అన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం చాలా పవిత్రమైనదని ప్రపంచంలో రెండవ అతిపెద్ద పుణ్యక్షేత్రమని అన్నారు. అటువంటి పవిత్రస్థలాన్ని కూడా రాజకీయం కోసం చంద్రబాబు వాడుకోవడం సరికాదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరువు, ప్రతిష్టను చంద్రబాబు బజారుకీడ్చారన్నారు. టిటిడి ఒక ప్రత్యేక స్వయం ప్రతిపత్తిగల సంస్థగా పనిచేసే ట్రస్ట్ బోర్డ్ ఆధీనంలో ఉంటుంది.ట్రస్ట్ బోర్డ్‌లో ఆంధ్రప్రదేశ్ నుండే కాకుండా నాలుగు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రతినిధులు పాలకవర్గ సభ్యులుగా ఉంటారన్నారు. అత్యున్నత నిర్ణయాధికారం ట్రస్ట్ బోర్డ్‌దే అన్నారు. సంస్థ ఛైర్మన్ మరియు పాలకవర్గం తీసుకున్న నిర్ణయాల మేరకే కొనుగోళ్లు, ఇతర అంశాలు ముడిపడి ఉంటాయన్నారు. నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేకపోయినా తెదేపా నాయకులు,వారి అనుకూల మీడియాలో వ్యక్తిగతంగా జగన్ పై బురదజల్లడం భావ్యం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. గతంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం తప్పు చేసిందా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వం పై ఉందన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిజాలు నిగ్గు తేల్చేందుకు సిబిఐ లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లడ్డూలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ జూలై నెలలో నివేదిక వస్తే జూలైలో వెల్లడించకుండా సెప్టెంబరులో బహిర్గతం చేయడం అంటే విఫలమైన వందరోజుల పాలన నుండి ప్రజల దృష్టి మరల్చడానికేనని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కొలుచు కుంటున్న కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామిని రాజకీయాలకు వాడుకోవడం శోచనీయమన్నారు.దిగజారుడు రాజకీయా లకు స్వస్తి చెప్పి సిబిఐతో ఎంక్వయిరీ చేయించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైసీపీ పట్టణ అధ్యక్షుడు వంగపండు. అప్పలనాయుడు, కౌన్సిలర్ గిరిరఘు, సీనియర్ నాయకులు అప్పారావు, హరి ఈశ్వరరావు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో రామ... అవినీతి అధికారికి మరో మారు అందలమా..!

### పలాస-కాశీబుగ్గ కమిషనర్‌గా నడిపేన రామారావు నియామకం




**విశాలాంధ్ర-పాలకొండ...** నడి పేన రామారావు పేరు చెప్తే టక్కున గుర్తుకు వచ్చేది పాలకొండ నగర పంచాయతీ కమిషనర్ గా ఆయన చేసిన అవినీతి దందా ప్రతి ఒక్కరూ మరిచిపోలేనిది చేతిలో పైసా పడితే తప్ప ఏ పనులు చేయరు అనేది పాలకొండ ప్రజలు ఇప్పటికీ చెబుతున్న మాట ఆయన పనిచేసిన సుమారు మూడు సంవత్సరాల కాలములో మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్న చందంగా ముడుపులు దండుకున్నారు అనేది బహిరంగ విమర్శలు ఉన్నాయి ఆయన అవినీతి తారాస్థాయికి చేరడంతో అప్పట్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ఇతనిపై పలు కథనాలు కథలు కథలుగా, వచ్చిన మాట పాఠకులకు ప్రజలకు తెలిసిన విషయమే చివరకు పాపం పండడంతో ఏసీబీ అధికారుల వలలో చిక్కుకొని జైలు జీవితం అనుభవించి ఉద్యోగానికి సస్పెన్షన్ కు కూడా గురయ్యారు.నడిపేన రామారావుకు ప్రతీది కూడా వెన్నతో పెట్టిన విద్య అందుకే విజయనగరంలో సానిటరీ మేస్త్రిగా పనిచేస్తూ ఆయన ఒక్కసారిగా పాలకొండ నగర పంచాయతీ కమిషనర్ గా అవతారం ఎత్తాడు ఇందుకు అప్పట్లో పాలకులు అండదండలతోనే ఇలా క్రింద స్థాయిలో ఉండాల్సిన వ్యక్తి అందలం ఎక్కేశారు,కమిషనర్ గా ఏసీబీ అధికారులకు చిక్కి సస్పెండ్ కావడంతో, కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి రామారావు పాత స్థానమే దిక్కు అని భావించారు ఎందుకంటే ప్రస్తుత ప్రతిపక్ష పార్టీతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండడమే కారణం,మరో మారు ఆయనకు వెన్నతో పెట్టిన విద్యతో ప్రణాళికలు రచించి ఏకంగా శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖమైన వాణిజ్య కేంద్రమైన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కమిషనర్ గా నియమితులు కావడంతో తెలిసిన వారు అందరూ నోరు వెళ్ళబెడుతున్నారు,ఈ ప్రభుత్వంలో ఎంతోమంది అధికారులు ఇంకా పోస్టింగులకే నోచుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో నడిపేన రామారావు మాత్రం కమిషనర్‌గా నియమితులు కావడం చర్చాంసనీయంగా మారింది. పాలకొండలో రామారావు అవినీతి.. పాలకొండకు చెందిన ముఖ్యమైన రాజకీయ నాయకుల అండతో ఆయన అవినీతికి ఎదురే లేకపోయింది. చేసిన అవినీతిలో ముడుపులు కూడా చెల్లించి, పట్టణంలో ప్రధానమైన పెద్ద అవినీతి స్కేమ్‌గా పందుల తరలింపు ప్రక్రియ అప్పట్లో గుప్పు మంది సుమారు 20 లక్షలకు పందులు అమ్ముకున్నట్లు ఆరోపణలు అప్పట్లో తీవ్ర స్థాయిలో వచ్చాయి దీనికి పాలకొండ ప్రజలు ముద్దుగా పందుల రామారావు అని నిక్ నేమ్ పెట్టిన విషయం అందరికీ తెలిసిందే నగర పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న 20 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వద్ద మీకు రెగ్యులరైజేషన్ చేస్తానని చెప్పి ఒక్కొక్కరి దగ్గర మూడు లక్షల రూపాయల వసూళ్ల చేశాడు, అప్పట్లో డబ్బులు ఇచ్చిన అవుట్సోర్సింగ్ ఉద్యోగులు నగర పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు దీంతో రామారావు భయపడి తిరిగి చెక్కుల రూపంలో చెల్లించుకోవలసి వచ్చింది,నగర పంచాయతీకి అత్యంత ఆదాయం సమకూర్చే షాపుల యజమానుల నుండి రెన్యువల్ కోసం దండిగా సుమారు 200 షాపుల వర్తకల నుంచి అక్రమవసూలు చేసి రెన్యువల్ చేశారు అనే తీవ్రమైన ఆరోపణలు కూడా ఉన్నాయి ఇలా చెప్పుకుంటూ పోతే పాలకొండలో నడిపేన రామారావు అవినీతి చిన్న పిల్లవాడికి అడిగిన ఇట్టే చెప్పేస్తారు... పలాస కాశీబుగ్గను ఏం చేస్తాడో.. శ్రీకాకుళం జిల్లాలో పలాస కాశీబుగ్గకు ఒక చరిత్ర ఉంది రైతు బాంధవుడైన సర్దార్ గౌతు లచ్చన్న మనుమరాలు అయిన గౌతు శిరీష ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి అవినీతి అధికారి రావడంతో పలాస ఏమవుతుందో అన్న భయం ప్రతి ఒక్కరిలో ఉంది ఈయన కారణంగా స్థానిక శాసనసభ్యు రాలకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని ఉమ్మడి జిల్లాలలో కూటమి నాయకులతో పాటు ప్రజలు కూడా తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

## కృషి స్కూల్ ఆధ్వర్యంలో విజయవాడ వరద భాధితులకు నేరుగా సాయం

**విశాలాంధ్ర-సీతానగరం :** మండలంలోని గెద్దలుప్పి జంక్షన్‌లో ఉంటున్న కృషి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం విరాళాలు సేకరించిన రూ.38,546/-లు విజయవాడ పడమట నియోజకవర్గం భవానిపురం పరిధిలో ఉన్న ఊర్మిళ నగర్లో బాధితులకు అందజేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు.ఆరు అడుగులు నీటమునిగిన ప్రాంతంలో వరదలు వలన నష్టం వాటిల్లిన సుమారుగా 160 కుటుంబాలకు స్థానిక పెద్దలు, యువత ఆధ్వర్యంలో వస్తు రూపంలో అందజేసామన్నారు. బాగా నష్టపోయన భాదితులు గుర్తించి ముందుగా వారికి టోకెన్స్ అందజేసి వారందరికీ కృషి విద్యానికేతన్ ఆధ్వర్యంలో మాజీశాసన సభ్యులు జలీల్ ఖాన్ చేతులు మీదగా కార్యక్రమం ప్రారంభంచేసి అనంతరం కృషి కరెస్పాండెంటూ చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈసహాయం చేయడంలో ముఖ్య పాత్ర వహించిన విద్యార్థులు, పేరెంట్స్, టీచర్స్, విరాళం దాతలకు, యాజమాన్యంకు మాజీ శాసన సభ్యులు మరియు స్థానిక పెద్దలు యువత, ప్రజలు స్కూల్ కరెస్పాండంట్ డి. శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సీతానగరం మండలంనుండి విజయవాడ నేరుగా తరలివెళ్లి సేకరించిన విరాళాలతో వస్త్రాలను కొనుగోలు చేసి బాధితులకు నేరుగా అందజేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో కృషి స్కూల్ కృషిని అక్కడ వారు అభినందించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్పందనను, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరును, మంత్రుల బృందం, అధికారుల బృందం తీరును ప్రశంసించినట్లు తెలిపారు.

## వరద పరిహారం అందరికీ ఇవ్వాలి

**విశాలాంధ్ర-చింతూరు :** వరదపరిహారం అందరికీ అందేలా చూడాలని జిల్లా బిజెపి కార్యదర్శి భాగం వెంకయ్య, చింతూరు మండల ప్రెసిడెంట్ డివి యస్ రమణారెడ్డి, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ, మండల అధికారులను ఈ మేరకు ఆదివారం మండల అధ్యక్షులు గృహంలో విలేకరుల సమావేశంలో కోరారు. వైసిపి పాలన పోయినా ఇంకా ఆ మబ్బు వీడని అధికారులు జిల్లా కలెక్టర్ ను, ఐటిడిఏ పిఓ ను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. చింతూరు మండలంలో గత జులై నుండి ఇప్పటివరకు శబరి నది పరివాహక ప్రాంతంలో మూడుసార్లు వరదల సంభవించి రైతులు పంటలు నష్టపోయారు. వందరోజుల పని లేక, చేయడానికి కూలి లేక, ఆటో కార్మికులు చింతూరు చుట్టూ నీరు చేరడంతో ఆటోలు నడవక, సంతకు వెళ్లాల్సిన చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యారు. చింతూరులో కొంతమందికి మాత్రమే రాశారని, చింతూరు ఊరు మొత్తంలో ఉన్న ప్రజలకు జీవనభృతి, ప్రభుత్వం నుంచి రావలసిన, ఆర్థిక సహాయం 10 వేలు నష్టపరిహారాన్ని అందరికీ అందేటట్లు చూడాలని కోరారు. అందరికీ అందకపోతే తాము ఉన్న తాది కాదారుల దృష్టికి తీసుకెళ్తామని, అధికారులు వైసిపి పార్టీ మబ్బు వీడి ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు. విషయంలో తాము ఐటీడీఏపీఓకి సమస్యను వివరించామని తెలిపారు. ఇందుకు విరుద్ధంగా చేసే అధికారులపై తాము ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## సూపర్ సిక్స్‌ను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

**విశాలాంధ్ర-గంగవరం :** కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీలను గాలికి వదిలి గ్రామాలలో" ఇది మంచి ప్రభుత్వం" అంటూ గ్రామాలలో ప్రభుత్వ నిధులతో పండుగలు జరుపుకోవటం విడ్డురంగా ఉందని మొల్లెరు సొసైటీ మాజీ డైరెక్టర్ వైయస్. ఆర్. సి.పి మండల యువజన విభాగ అధ్యక్షుడు పండా సిద్ధార్థ దొర, సూరంపాలెం ఎంపీటీసీ అన్నారు. ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ అంతా ఒక బూటకమని, 100 రోజుల పరిపాలన దండగఅని వారన్నారు. వరద బాధితుల గురించి ఆలోచించకుండా వారికి సరైన న్యాయం చేయకుండా ఓటమి ప్రభుత్వం ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందని అంటూనే ప్రభుత్వ సొమ్ముతో 100 రోజుల పండుగలు చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాదా అని వారు ప్రశ్నించారు. ఈరోజు రాష్ట్రంలో ఏ చెడు జరిగిన జగన్మోహన్ రెడ్డికి ఆపాదించడం, నిందలు మోపడం భావ్యం కాదన్నారు. పాలనను గాలికి వదిలేసిందన్నారు. వరద బాధితులకు సహాయం, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం వాలంటీర్లను గాలికి వదిలేయడం ఇదేనా ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేసిన అభివృద్ధి అని వారు ప్రశ్నించారు. వీటన్నిటినీ అడుగుతారనే ఉద్దేశంతో ప్రజలను మభ్య పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కుయుక్తులు చేస్తుందన్నారు. ఇది సూపర్ సిక్స్ ప్రభుత్వం కాదని సూపర్ మాసం ప్రభుత్వం అని వారు ఎద్దేవా చేశారు. ఈ సురంపాలెం ఎంపీటీసీ కె పద్మావతి,జగ్గంపాలెం, జియ్యంపాలెం సర్పంచ్లు తుర్రం లీలావతి, చోడి బుల్లబ్బాయి దొర, సచివాలయ మాజీ కన్వీనర్ కుంజం శ్రీను వైయస్. ఆర్ .సి,పి మండల మహిళా నాయకురాలు కుంజం సత్యవతి మరియు చోడి తమ్మన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారులకు వృత్యంతర శిక్షణ ఇవ్వాలి

### డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు ఎంఈవో 1 అసోసియేషన్ విజ్ఞప్తి

**విశాలాంధ్ర-బెలగాం :** మండల విద్యాశాఖ అధికారులకు ఆన్లైన్ సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంఈఓ 1 అసోసియేషన్ ఎపి రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం కోరారు. ఈమేరకు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ వి. విజయ్ రామరాజుకు ఆదివారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేశారు. పాఠశాలల పర్యవేక్షణతో పాటు పాఠశాల కార్యక్రమాలు, విద్యా పథకాలకు సంబంధించిన సమాచారాన్ని వివిధ రకాల యాప్స్ ద్వారా, ఆన్లైన్ ద్వారా ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ వారికి, విద్యాశాఖ ఉన్నతాధికారులకు అందచేయాల్సి ఉంటుందన్నారు. (ఉదాహరణకు యు డైస్ ప్లస్, ఫేషియల్ అటెండెన్స్, స్కూల్ కాంప్లెక్స్ రీ ఆర్గనైజేషన్ మ్యాపింగ్, సమగ్ర శిక్ష ద్వారా ఇస్తున్న సాంకేతిక అంశాలు, శాఖాపరమైన అంశాలు) ఈ నేపథ్యంలో వివిధ రకాల సమాచారాన్ని ఆన్లైన్లో పంపించేందుకు కొన్ని సాంకేతికపరమైనటువంటి అంశాల మీద ఎంఈఓలకు సమగ్రమైన అవగాహన లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎంఈఓలకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని, తద్వారా సమాచారాన్ని మరింత ఖచ్చితంగా, త్వరితగతిన అందజేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కనుక విద్యాశాఖాపరంగా కనీసం రెండు రోజులపాటు ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి జిల్లా కేంద్రంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిఎస్ఈని కోరినట్లు రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం పేర్కొన్నారు.

## మంత్రి గారూ విద్యార్థుల మరణాలపై స్పందించరేమి?

### మొదటి సంతకానికి మోక్షం కలిగించండి... మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

**విశాలాంధ్ర -సాలూరు:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న విద్యార్థుల మరణాలపై గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి. సంధ్యారాణి స్పందించకపోవడం శోచనీయమని మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు.ఆదివారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా పాలనలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వంద రోజుల పాలనలో అల్లూరి జిల్లాలో సుమారు ఏడుగురు విద్యార్థులు అనారోగ్య కారణాలతో మరణించారన్నారు. మన్యం జిల్లాలో కూడా విద్యార్థులు అనారోగ్య వారిన పడుతున్నారని చెప్పారు.గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంత్రిగా బాధ్యతలు చేపట్టాక మొదటి సంతకం ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎమ్ ల నియామకం చేపట్టేందుకు చేశానని చెప్పుకున్న సంధ్యారాణి ఇంతవరకు ఆదిశగా చర్యలు చేపట్టలేదన్నారు.వైకాపా ప్రభుత్వం హయాంలో గిరిజన విద్యార్థుల మరణాలను ప్రభుత్వ హత్యలుగా వాఖ్యానించిన సంధ్యారాణి,లోకేష్ బాబు లు ప్రస్తుత మరణాలను ఏమని వాఖ్యానిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలల ఏర్పాటుకు గత ప్రభుత్వం సంకల్పిస్తే కూటమి ప్రభుత్వం ప్రైవేటు రంగంలో వైద్యకళాశాలలు ఏర్పాటుకు చర్యలు చేపడుతుందని ఆరోపించారు.వైద్య విద్యను అభ్యసించాలన్న పేదవారి ఆశలను కూటమి ప్రభుత్వం ఆవిరిచేసిందన్నారు. గతంలో వైద్య కళాశాలల్లో సీట్లను ప్రభుత్వం పెంచడం వలనే మంత్రి సంధ్యారాణి కుమార్తెకు మెడిసన్ సీటు లభించిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు వైకాపా పట్టణ అధ్యక్షుడు వంగపండు. అప్పలనాయుడు,జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు ఉన్నారు.

## రామాలయం వద్ద భారీ అన్న సంతర్పణ

**విశాలాంధ్ర-గంగవరం...** వినాయక చవితి పురస్కరించుకొని గంగవరం రామాలయం వద్ద భారీ అన్న సంతర్పణ కార్యక్రమం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శేష చార్యులు మడకం వెంకటరమణ, గోవింద్, అనిల్, కిషోర్, నవీన్, రమేష్, ప్రసాద్, చక్రి, బాబ్జి, సాయి, సిద్దు,స్వామి, ఉపేంద్ర, గణేష్, పవన్‌అ,రవింద్, శివ యువసేన సభ్యులు, భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## నీతి ఆయోగ్ వర్క్ షాప్‌కు ఎంపీడీవో బాపన్న దొర

**విశాలాంధ్ర - వై.రామవరం :** నీతి ఆయోగ్ ద్వారా జాతీయస్థాయిలో ఆదివారం న్యూ ఢిల్లీ లో నిర్వహిస్తున్న సంపూర్ణత పోషణ అభియాన్ వర్క్ షాప్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండల ఎంపీడీవో కె.బాపన్న దొర ఎంపికయ్యారు. భారతదేశంలో పలు రాష్ట్రాల నుండి ఈ వర్క్ షాప్‌కు ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ నుండి ఒక్క వై.రామవరం మండలం ఎంపికవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్క్ షాప్‌లో ఈ ప్రాంత అభివృద్ధికి కావలసిన అంశాల పై ఎంపీడీవో వివరించనున్నారు.

## శ్రీ సూర్య పీఠంలో చండీ హోమాలు

**విశాలాంధ్ర-బెలగాం :** శ్రీ సూర్య పీఠంలో వేంచేసియున్న అంబికా దేవి ప్రీతికరంగా సౌరదీక్షలో శ్రీచక్రపూజ అనంతరం చండీ హెూమం నిర్వహించారు. పీఠంలో వేంచేసి యున్న రమా సత్యనారాయణ స్వామి, లక్ష్మీ గణపతి స్వామి, ఉమామృత్యుంజయేశ్వర స్వామి, గాయత్రీ సావిత్రీ సవితృమాతృకా సహిత మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సవితృ అర్క భాస్కరుల మూలమంత్ర హవనములు చేశారు. ఈ కార్యక్రమం అశేషశేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అధ్వర్యంలో జరిగింది. వేమకోటి వివేకానంద్, రామకృష్ణ శర్మ వైదిక సహకారాన్ని అందించారు.

## 15 నందాపురంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**విశాలాంధ్ర-కొమరాడ :** విక్రంపురం పంచాయతీలో గల నందాపురం పలు గిరిజన గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా హీ సేవా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు ముఖ్య అతిథిగా అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీని నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేదంటే గ్రామాల్లో ప్రజలు జ్వరాలు బారిన పడే అవకాశం ఉంటుందని అందుకే గ్రామాల చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని లేదంటే ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీమయ్య గ్రామ సచివాలయ సిబ్బంది ఆశా కార్యకర్తలు గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**విశాలాంధ్ర-పాలకొండ :** పాలకొండ యూనియన్ బ్యాంక్ క్లస్టర్ పరిధిలో ఉన్న వీరఘట్టం పాలకొండ సీతంపేట కొత్తూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పాలకొండలోని స్వచ్చత సేవా కార్యక్రమం నిర్వహించారు ముందుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఆంజనేయస్వామి ఆలయ సముదాయములో మొక్కలు నాటారు,ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్లు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందాం అనే నినాదంతో పట్టణ వీధుల్లో ర్యాలీగా తిరిగారు ఈ కార్యక్రమంలో పాలకొండ బ్రాంచ్ మేనేజర్ రష్మి రేఖ మహంతి,వీరఘట్టం బ్రాంచ్ మేనేజర్ హరునందన్ ప్రధాన్, సీతంపేట బ్రాంచ్ మేనేజర్ వి. మధుబాబు, కొత్తూరు బ్రాంచ్ మేనేజర్ కుమార్,పందురు గణేష్, బ్యాంకు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వంపై ఇంటింటి ప్రచారం

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు విజయచంద్ర ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం గత 100రోజులలో చేసిన మంచి పనులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ, పింఛను సొమ్ము రూ1,000 పెంపు, ఒకటో తరీఖున ఉద్యోగులకు జీతాలు, పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లలో భోజనం, భూహక్కు చట్టం రద్దు తదితర అంశాల గురించి ఇంటింటికీ వెళ్లి వివరించిన టిడిపి జనసేనపార్టీ నాయకులు ప్రజలకు వివరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి కృష్ణమోహన్ సచివాలయం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా గురజాడ అప్పారావు 162వ జయంతి

**విశాలాంధ్ర-బెలగాం :** స్థానిక సత్య హిందీ కళాశాల సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. మంచిపల్లి శ్రీరాములు అధ్యక్షత వహించి "గురజాడ ఆధునిక సాహిత్యానికి అడుగుజాడ" అని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గురజాడ బాలసాహిత్యానికి ఆద్యుడై మంచి గేయాలను వ్రాసారని, ప్రపంచ స్థాయి చెందిన దేశభక్తి గీతం దేశమంటే మట్టికాదోయ్ వ్రాసారని అన్నారు. విశిష్ట అతిథి, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత బెలగాం భీమేశ్వరరావు మాట్లాడుతూ వ్యవహార భాషలో నేటి సాహిత్యం వ్రాస్తున్నారంటే దానికి కారణం గురజాడేనని అన్నారు. సభా నిర్వహణను సంస్కృత పండితులు జె.బి తిరుమలాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు బి.వి పట్నాయక్, గుడ్ల అమ్మాజి, డా. మంచిపల్లి గోపీనాథ్, పట్టా నాయుడు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వంపై ఇంటింటికి ప్రచారం

**విశాలాంధ్ర-కొమరాడ :** దేవ కోటి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై అరకు పార్లమెంటు రైతు అధ్యక్షులు దేవ కోటి వెంకట నాయుడు ఇంటింటికి ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆదేశాల ప్రకారం ఆదివారం విక్రాంపురం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్నామని ఇది మంచి ప్రభుత్వం మంచి మనసున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక సంస్కరణలు చేపట్టి ఇది మంచి మనసున్న ప్రభుత్వం అని నిరూపించబడిందని నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న, 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల చేసారని, అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 రూపాయలు లక్షల మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం ఉచిత ఇసుక విధానం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని మంత్రి తెలియజేశారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీమయ్య పల్లి రామారావు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెచ్ఎం కిరసాని రామారావు మృతి

**విశాలాంధ్ర-దుబ్రిగూడ :** డుంబ్రిగూడ మండలం కించమండ గ్రామానికి చెందిన కీరసాని.రామారావు గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. కుటుంబీకులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరి మండలం లోని బొర్రా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో (ఎల్ఎఫ్ఎల్) హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారని, అయితే శనివారం విధుల నుండి కించమండ తన స్వగ్రామానికి వచ్చారన్నారు. శనివారం రాత్రి హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారని కుటుంబంలో తెలిపారు. ఆయన మృతికి ఉపాధ్యాయ సంఘం నాయకులు గిరిజనులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## వరద బాధితులకు మాజీ ఎంపీపీ బొన్నాడ రూ.50వేలు విరాళం

**విశాలాంధ్ర-సీతానగరం :** మండలంలోని గాదెలవలస గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బొన్నాడ శ్రీరాములునాయుడు బొన్నాడ సత్యనారాయణ అన్నదమ్ములు విజయవాడ తుఫాన్ బాధితుల కోసం 50వేల రూపాయలఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు అందజేశారు. వారిని అభినందిస్తూ నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున విరాళాలు అందజేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు.

## ఆదర్శ జీవితాన్ని గడుపుతూ ఇహ పరలోకాల సాఫల్యాన్ని పొందడమే ఇస్లాం లక్ష్యం

**జమాతే ఇస్లాం హింద్ మర్కజి డైరెక్టర్ రిజ్వాన్ నూర్ రహమాన్ ఖాన్**

**విశాలాంధ్ర-చింతపల్లి :** ఆదర్శ జీవితాన్ని గడుపుతూ ఇహపర లోకాల సాఫల్యాన్ని పొందడమే ఇస్లాం లక్ష్యమని జమాతే ఇస్లామీ హింద్ మర్కజి డైరెక్టర్ రిజ్వానుర్ రహ్మాన్ ఖాన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మొహమ్మద్ రఫీక్, ఇమ్రాన్ షరీఫ్ అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి లోని క్యూబా మసీదులో ఆదర్శ ముస్లిం జీవితం అనే అంశంపై జమాతే ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో ముస్లిం కమిటీ ఘనంగా ఇజ్తిమా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవం ప్రసాదించిన అమూల్యమైన జీవితం మానవ జీవితం అన్నారు. ఇస్లాం యొక్క సుమధుర సందేశాన్ని దేశ ప్రజలకు చేరవేసి సమాజంలో శాంతిని నెలకొల్పడమే జమాతే ఇస్లాం హింద్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. మహా ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మించిన మాసాన్ని పురస్కరించుకుని జమాతే ఇస్లాం హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ముస్లింలు ప్రవక్త యొక్క జీవిత విశేషాలను ప్రజలకు చేరవేసే కార్యక్రమాలు (ప్రయత్నం) చేస్తున్నారన్నారు. ముస్లింలు నిర్వహించుకునే పర్వదినాలన్నింటికంటే ఈ మాసం ముస్లింలకు అతి పెద్ద పర్వదినం అని చెప్పాలన్నారు. ప్రపంచానికి మార్గదర్శకత్వాన్ని అందించడానికి, మనిషిని మనిషి దాస్యము నుంచి తీసి దేవుని దాస్యం వైపు మరల్చే ప్రయత్నం, సమాజాన్ని ఒక సుందర సమాజంగా నిర్మించడానికి మహా ప్రవక్త తన జీవితాంతం కృషి చేశారన్నారు. అదే కృషిని గడచిన 80 ఏళ్లుగా జమాతే ఇస్లాం హింద్ దేశవ్యాప్తంగా ఇస్లాం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఇస్లాం యొక్క సుమధుర సందేశాన్ని దేశ ప్రజలకు చేరవేయడం, మహా ప్రవక్త యొక్క కారుణ్యపు జీవితాన్ని, శాంతి దూతగా ఆయన చేసిన సేవలను ప్రచారం చేస్తూ, మహా ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం, ఆయన బోధనల ద్వారా నేడు దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం ఉందని తెలియజేసే ప్రయత్నం చేయబోతున్నామన్నారు. సమాజాన్ని నైతికంగా ఉన్నత స్థాయిలో తీసుకువెళ్లడానికి సమాజంలో జరిగే చెడుల్ని దూరం చేసి మంచిని ప్రబోధించాలనే లక్ష్యంతో జమాతే ఇస్లాం హింద్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నాజిమ్ సయ్యద్. స్థానిక ఇమామ్ మొహమ్మద్ సాహిద్, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ముస్లిం సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి : సిపిఎం డిమాండ్

**విశాలాంధ్ర-కొమరాడ :** పత్తి రైతులకు గిట్టిబాటు దరతోపాటు రైతులు పండించిన పత్తిని రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటుధరకు కొనుగోలు చేసే విధంగా పత్తి కొనుగోలు కేంద్ర ఏర్పాటు చేయాలని కోరుతూ కొమరాడ మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ సెంటర్ వద్ద ఆదివారం సిపిఎం పార్టీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు సుబ్బారావు మాట్లాడుతూ మన పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ఏడాది సుమారు 30 వేల ఎకరాలు పత్తి రైతులు పండించే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ఒక్క కొమరాడ మండలంలో 3000 ఎకరాల వరకు పత్తి రైతులు పండించే పరిస్థితి ఉందని అయితే ఇలాంటి సందర్భంలో ఈ ఏడాది కొంతవరకు వర్షాలు అనుకూలంగా కు రవడంతో పత్తి రైతులకు ఆశాజనకంగా ఉన్న సందర్భంలో గతంలో ఉమ్మడి విజయనగరం జిల్లా ఉండే సందర్భంలో సాలూరు రాంబద్రపురంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీ పార్వతీపురం మన్యం జిల్లా వివిధ మండలాల నుండి పత్తి పండించిన రైతులు తమ పత్తిని రాంబద్రపురం కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకెళ్లడానికి చాలా రవాణా చార్జీలు ఎక్కువ అవ్వడంతో ఆయా మండలాల్లో అడిగిన రేటుకు ఒకటో రకం రెండో రకం మూడో రకం అని మధ్యపెట్టి తమకు ఇష్టం వచ్చిన రేటుకు మధ్య దళారులకు అమ్ముకునే పరిస్థితి గత కొన్ని సంవత్సరాలగా కొనసాగుతుందని కాబట్టి ఏడి మార్కెటింగ్ కమిటీ సభ్యులు వెంటనే స్పందించి పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో పాలకొండ ఏరియాలో ఒక పత్తి కొనుగోలు కేంద్రం కురుపాం నియోజకవర్గం లో ఒక పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి రైతులకు అన్ని విధాలుగా భరోసా కల్పించాలని కోరుతున్నాము ఎందుకంటే రైతు పండించిన పత్తి పంట దిగుబడి వచ్చేసరికి ఖర్చులు విపరీతంగా పెరిగే పరిస్థితి ఉందని ముఖ్యంగా ఎరువులు విత్తనాలు దుక్కులకు గోపులకు పత్తి ఏరడానికి ఇంకా పత్తి ఇంటికి చేరే సరికి అనేక విధాలుగా ఆర్థికంగా ఎక్కువ మోతాదులో ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని కాబట్టి ఇలాంటి సందర్భంలో ఏడి స్తే మార్కెటింగ్ కమిటీ సభ్యులు స్పందించి 100 కేజీల పత్తికి 15000 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే కొనుగోలు కేంద్రాలు పార్వతీపురం మన్యం జిల్లాలో రెండు చోట్ల ఏర్పాటు చేయాలని ఆ విధంగా పత్తి రైతులకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు భరోసా కల్పించాలని సిపిఎం పార్టీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అటు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో పత్తి రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సదరం పత్రాల జారీలో అలసత్వం వద్దు

**వైద్యులు స్థానికంగా నివాసం ఉండాలి**

**ప్రైవేట్ అంబులెన్స్‌ల హవా తగ్గాలి : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర**

**విశాలాంధ్ర-బెలగాం :** సదరం ధ్రువీకరణ పత్రాల జారీలో తాత్కాలిక సదరం సర్టిఫికెట్ జారీ చేయడం పట్ల జిల్లా వైద్యుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి వారిని మందలించి వారి తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హితవు పలికారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ సదరం కోసం ఆసుపత్రికి చాలా దూరం నుండి వచ్చే రోగులకు చెకప్ కు అవసరం అయినటువంటి పరికరాలు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోగికి పెద్ద సమస్య అయితే తప్ప, చిన్న చిన్న సమస్యలకు రిఫరల్ చేయకూడదని స్పష్టం చేశారు. మహా ప్రస్థానం వాహనం ఈ వారంలో ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో ఉన్న అరకొర సౌకర్యాలతో వైద్యులు అద్భుతంగా సేవలు అందిస్తున్నారని వారిని అభినందించారు. జిల్లా నుండే కాక బయటి జిల్లా నుంచి బొబ్బిలి, రాజాం, ఒడిషా రాష్ట్రం నుండి కూడా ఇక్కడి ఆసుపత్రిలో సేవలు పొందుతున్నారని భవిష్యత్తులో జిల్లా ఆసుపత్రినే జిల్లా వైద్య కళాశాలగా తయారయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి నూతన కమిటీగా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చెందేందుకు మరిన్ని సేవలు అందించేందుకు అందరం కలిసి కృషి చేస్తామని తెలిపారు. కొంతమంది వైద్యులు బయటి ప్రాంతం నుండి రోజూ ప్రయాణిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారు స్థానికంగానే నివాసం ఏర్పరుచుకోవాలి, వైద్యులు అందరూ అందుబాటులో ఉండాలని, వైద్యులు అందరూ ఆసుపత్రికి దగ్గరలో ఉండే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా ఆసుపత్రి నుంచి రిఫర్ అయ్యే కేసులు తీసుకువెళ్లే ప్రైవేట్ అంబులెన్సులు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న కొంతమంది వైద్యులు విజయనగరం నుంచి అప్ అండ్ డౌన్ చేస్తున్నారని స్థానికంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. వైద్యులంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని వైద్యం విషయంలో రాజీ లేకుండా వైద్యులు పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. త్వరలో ఆసుపత్రికి మహాప్రస్థానం అంబులెన్స్ రానున్నదని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. వాగ్దేవి, ఆర్ఎంఓ డా. శ్యామల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా. భానుప్రసాద్, డా. నాని, డా. సంకా ప్రతాప్, అభివృద్ధి కమిటీ సభ్యులు వున్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎంలును ఏర్పాటు చేయాలి : జడ్పిటిసి గంగరాజు డిమాండ్

**విశాలాంధ్ర-అనంతగిరి :** ప్రభుత్వ ఆశ్రమో ఉన్నాత పాఠశాలలో హెల్త్ సిబ్బంది లను ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్యము కాపాడాలని, ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగానే విద్యార్థులు మృత్యువాతకు గురవుతున్నారని స్థానిక సిపిఎం జెడ్పిటిసి దీసరి, గంగరాజు డిమాండ్ చేశారు, ఆదివారం టోకురు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సందర్శించారు, విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని, ప్రస్తుతం విద్యార్థినిల ఆరోగ్యల పై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపరాణి, డిప్యూటీ మెట్రిన్ లను అడిగి తెలుసుకున్నారు, అనంతరం భోజన సదుపాయాన్ని పరిశీలించారు, విద్యార్థినిలతో సమావేశం ఏర్పాటు చేసి మనోధైర్యాన్ని కలిపించారు , ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే పాఠశాల హెచ్ఎం, వార్డెన్,సిబ్బంది దృష్టికు వెంటనే తీసుకురావాలని అప్పటికీ పరిష్కారం కాకపోతే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు, అలాగే విద్యార్థినులు ఆ ధైర్యంతో మనోవేదనలకు పడవద్దని మనోధయంతో చదువు కోవాలని సూచించారు, ప్రతి పాఠశాలలకు ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్ ను, నియమించాలని స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల, దృష్టితో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రికు కలిసి లిఖిత పూర్వకంగా విన్నవించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అలాగే పాఠశాలలో వంట షెడ్డు ఏర్పాటుకు నిధులు కేటాయించాలని ఐటీడీఏ పిఒ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, సర్పంచ్ కిల్లో మొస్య మాట్లాడుతూ విద్యార్థులు మనో ధైర్యంతో ఉండాలని పాఠశాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అలాగే పాఠశాల చుట్టూరీప్రక్కల బ్లీచింగ్ జల్లి ఫిచ్చికరి చేపటించడం జరిగిందని అన్నారు, తాగునీటి ఇతర సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినిలకు కోరారు ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యుఓ కూడా వెంకటరమణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, స్వరూపరాణి సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**విశాలాంధ్ర-పార్వతీపురం :** పార్వతీపురం మన్యం జిల్లాను ఆదర్శవంతంగా నిలపాలి. ఈనెల 17న ప్రారంభించిన స్వచ్చతా హీ సేవా కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా సాగుతోంది. జిల్లా అధికారులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు, ప్రతీఒక్కరు ఒక మొక్క నాటటం, మానవహారాలు, సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు, స్వచ్ఛతా సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా అంతటా పర్యటిస్తూ స్వచ్ఛతా హీ సేవపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇస్తున్నారు. గ్రామాల్లో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలు, బహిరంగ మలమూత్ర విసర్జనపై ప్రజల్లో అవగాహన కల్పించి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరిని భాగ్యస్వాములను చేస్తున్నారు. శ్రమదానాలు నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ సంచులు ఉపయోగించడం వలన జరిగే అనారోగ్య సమస్యలు, వ్యర్థ పదార్థాలను రోడ్లపై పడేయడం వల్ల ఏర్పడే ప్రమాదాలను వివరించారు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవ ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా సాలూరు నియోజకవర్గం, పురపాలక సంఘం పరిధిలోని కార్యక్రమాలను నిర్వహించారు. సాలూరు పురపాలక సంఘం పరిధిలోని కర్రి వీధి 12వ వార్డు నుండి శిశిర మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది రోజూ ప్రతీ వార్డులోకి వచ్చి చెత్తను తీసుకువెళు న్నారని, కాలువలు శుభ్రపరుస్తున్నారని, సిబ్బంది దోమల మందు పిచికారి చేయడం వల్ల ఇప్పుడు దోమల బెడద బాగా తగ్గిందని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ కలుపుగోలుగా ఉంటారని ఏమైనా సమస్య వస్తే తక్షణమే స్పందిస్తారని తెలిపారు. అధికారులు ప్రతీ ఇంటికి వచ్చి అందరూ శుభ్రత పాటించాలని, మీ ఇంట్లో ఉండే చెత్తను రోడ్లపైన పారేయకుండా, సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందచేయాలని చెప్పారని పేర్కొన్నారు.

## 26న మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్

**విశాలాంధ్ర-విశాఖపట్నం :** అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ తేదీలను మింత్రా ప్రకటించింది. ఈ 26 సెప్టెంబరు 2024న ప్రారంభం అవుతున్న బీఎఫ్ఎఫ్ ఎడిషన్‌కు బోట్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. ఈ ఉత్సవం సుమారు 3.4 మిలియన్ స్టైల్స్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇది దాని గత ఎడిషన్ కన్నా 47% వృద్ధిని సూచిస్తోంది. ఈ ఉత్సవాల్లో దేశీయ, అంతర్జాతీయ, స్వదేశీ విభాగాలలో 9700ం కన్నా ఎక్కువ ప్రముఖ బ్రాండ్‌లు పాల్గొంటాయిబీ కేటగిరీలలోని ఉత్పత్తుల శ్రేణితో ఎంపికల కోసం వినియోగదారులు తప్పనిసరిగా ఎక్కువ సమయం కేటాయించవలసి ఉంటుంది. మింత్రా ఇన్సైడర్స్, మింత్రా లాయల్టీ ప్రోగ్రామ్ సభ్యులు సెప్టెంబరు 25వ తేదీన, 24 గంటల ముందుగానే బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌కి ముందస్తు యాక్సెస్ పొందుతారు.

## ఇజ్రాయిల్ క్రూరత్వాన్ని ఖండించండి

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** పాలస్తీనాపై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేపడుతున్న క్రూరత్వాన్ని తీవ్రంగా ఖండించాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కె.రాజు అన్నారు. పాలస్తీనా విద్యాసంస్థలపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో యుద్ధం వద్దు శాంతి కావాలనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించి, ప్లే కార్డ్లతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కె.రాజు మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా పాలస్తీనా గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ చాలా తీవ్రంగా బాంబు దాడులు చేపడుతుందని, ఈ దాడులలో లక్షల మంది ప్రజల ప్రాణాలు బలి కొన్నాయని తెలిపారు. ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని, యుద్ధం వద్దు శాంతే ముద్దని ప్రతిపాదనలు చేపడుతున్నప్పటికీ ఇజ్రాయిల్ దాడులు విరమించకపోవడం అన్యాయమని అన్నారు.అమెరికా, ఇజ్రాయిల్ పక్క ప్రణాళికతో విద్యాసంస్థలు, వైద్యశాలలపై అణుబాంబుల దాడులు చేపడుతుందని, నేటికీ విద్యా, వైద్యం, ఆహారము అందకుండా ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.ఇప్పటికైనా మోడీ అమెరికా రాయబారాలను రద్దు చేసుకొని, ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా పాలస్తీనకు మద్దతుగా నిలవాలని కోరారు. పాలస్తీనా పై ఇంత దారుణమైన దాడులు జరుగుతున్నా మన రాష్ట్ర అధికార ప్రతిపక్ష పార్టీలు కనీసం స్పందించకపోవడం అన్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.డేవిడ్, జి.సురేష్, శివ, జై, శ్రీను, అంజలి, జ్యోతి, పల్లవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు

**విశాలాంధ్ర-సీతానగరం :** మండలంలోని 35 గ్రామపంచాయతీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.గతఐదురోజులుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి రామచంద్రరావు ఆదేశాలు సూచనలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సకాలంలో ప్రభుత్వము తెలిపిన ఈవెంట్లను అప్లోడ్ చేస్తున్నారు.గ్రామాల్లో పేరుకుపోయిన పారిశుధ్యం తొలగింపు, కాలువలు క్లీనింగ్, పరిసరాల పరిశుభ్రత, చెత్త సంపద కేంద్రాలకు చెత్త తరలింపు, హరితరాయబారులకు వైద్య సేవలు అందజేయడంతో పాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది వివరిస్తున్నారు. అక్టోబర్ 2 వరకు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 గ్రామ సచివాలయాలకు మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా నియమించబడి వారు కూడా పర్యవేక్షణ చేస్తున్నారు.దీంతోపాటు ఆరు రోజులపాటు ప్రభుత్వం అమలు చేసిన మనమంచిప్రభుత్వం కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈకార్యక్రమానికి మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ అధికారులుగా నియమించబడి పర్యవేక్షణ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తిరుపతిరావు, మనోహర్, పీటర్ పాల్, శ్రీనివాస రావులు, శశిభూషణరావు, మురళి, సంతోష్ కుమార్, కామేశ్వరరావు, రమేష్, సుధారాణి, ధనలక్ష్మి, గౌరేశ్వరి,వెంకటనాయుడు, మోహనరావు, పద్మావతి, గౌతమి, రజిని, జెరూష, అశోక్,రోహిణి, సాయి ప్రియాంక, పైడిరాజు, శంకరరావు తదితరులతోపాటు సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి రామచంద్రరావు, ఇతర జిల్లా అధికారులు ఈకార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చేసుకుని శతశాతం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

## నేడు పాంచాలిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**విశాలాంధ్ర-పాచిపెంట :** మండలంలో గల పాంచాలి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమము నిర్వహించనున్నట్లు పాంచాలి సర్పంచ్ గూడేపు యుగంధర్ తెలిపారు కార్యక్రమానికి శ్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ

**విశాలాంధ్ర-చింతూరు :** ఈ ఏడాది జులై నెలలో వచ్చిన వరదలకు గురైన రైతులకు శాపిడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 20 గ్రామాలలోని 6వందల మంది రైతులకు జొన్నలు, పెసలు, మినుములు విత్తనాలు ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సాపిడి సంస్థ డైరెక్టర్ మీరా ఖాదర్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్ కే అహ్మద్ అలీ, ఉర్మిదాస్, నాగరాజు,లక్ష్మీ, జానకి మేరీ, లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక అనుపోత్సవం

**విశాలాంధ్ర-పాడేరు రూరల్ :** పాడేరు ఓల్డ్ బస్టాండ్ అవరణంలో మోటార్ ఫీల్డ్ కార్మికులు, వ్యాపారస్తులు ఉమ్మడిగా వినాయక నవరాత్రులను పురస్కరించుకొని పాత బస్టాండ్ ప్రాంతంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ అన్న సతర్పణ జరిపి ఆదివారము నాడు అంగరంగ వైభవంగా పాడేరు పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరిపి ప్రత్యేక ఆకర్షణగా చిన్నపిల్లల తో కోలాటం కార్యక్రమం, డీజే శబ్దాలతో వినయకుడిని ఊరేగించి భక్తిశ్రద్ధలతో అనుపుచ్చేమో నిర్వహించారు. దీనికి సహకరించిన మోటార్ ఫీల్డ్ కార్మికులు వర్తకులకు ఉత్సవ అధ్యక్షులు బేరా నాని, కార్యదర్శికి ముడు మున్నాలు వచ్చేవా కమిటీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దీనిని పురస్కరించుకొని పాడేరు యువతి యువకులు అత్యధికంగా ఊరేగింపులోపాల్గొని ఊరేగింపుని జయప్రదం చేయడంపై కమిటీ సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.

## ఉమ్మడి జిల్లాలోని నలుగురు ఎంపీడీవోలకు ఇతర జిల్లాలకు బదిలీ

**విశాలాంధ్ర-పార్వతీపురం :** ఉమ్మడి జిల్లాలోని నలుగురు ఎంపీడీవోలకు ఇతర జిల్లాలకు బదిలీ చేస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్వతీపురం ఎంపీడీవో గా ఉన్న జావేద్ కు ప్రకాశం జిల్లాకు , పాచిపెంట ఎంపీడీవో లక్ష్మీకాంత్ కు చిత్తూరు జిల్లాకు, పి శ్రీనివాసరావుకు శ్రీకాకుళం జిల్లాకు, పీవీఎన్ ఆంజనేయులకు విశాఖపట్నం జిల్లాలకు కేటాయిస్తూ ఉత్తరాలు జారీ చేశారని జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలియజేశారు.

## నకిలీ ధృవపత్రాలపై గళమెత్తనున్న ఆదివాసీ ఐక్య గిరిజన సంఘాలు

**విశాలాంధ్ర-బెలగాం :** ఆదివాసీ ఐక్య గిరిజన సంఘాలు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్నటువంటి సుమారు 250 మంది నకిలీ ధృవ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిపై న్యాయ స్థానంలో పెండింగ్ లో ఉన్న కేసులు త్వరతగతిగా పూర్తి చెయ్యాలన్నారు. దీనికి జిల్లాలో ఉన్న అన్ని గిరిజన సంఘాలు సమాయుక్తం కావాలని పిలుపునిచ్చారు. అలాగే పీసా గ్రామ సభ కమిటీ స్వయం పాలన ఎన్నికలు ను 216 గిరిజన పంచాయితీలో నిర్వహించవలసి ఉన్నప్పటికీ వాటిలో కేవలం 77 పంచాయితీలలో మాత్రమే నిర్వహించడం దారుణమని కాబట్టి 216 గిరిజన పంచాయితీల్లో పీసా గ్రామ సభ ఎన్నికలు నిర్వహించి వాటిలో విద్యావంతులతో నియామకం చేపట్టాలని అన్నారు.

సాలూరు మండలంలో ఈ మధ్య ఒక మహిళా ఎంపిటిసి సీతారాంపై జరిగిన భౌతికంగా దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో హామి ఇచ్చిన విధంగా జీవో నెం. 3 ని పునరుద్ధరించాలని, లేదా దాని స్థానంలో కొత్త జీవోను పాస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులుమాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, రిటైర్డ్ డెప్యూటీ కలెక్టర్ ఆరిక నీలకంఠం, జెఎసి సభ్యులతో పాటు ఆదివాసీ వికాస్ పరిషత్, గిరిజనాభ్యుదయ సంఘం, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ టీచర్ అసోసియేషన్, గిరిజన సమాఖ్య, గిరిజన ఉద్యోగుల సంఘం, షెడ్యూల్ ఏరియా ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.